వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 06 సెప్టెంబర్ 2023

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- అన్నదానం ఆకలిని తీరిస్తే.. అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తు
- జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

కడప నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం లో టీచర్స్ డేను పురస్కరించుకొని మౌలానా సొసైటీ ప్రెసిడెంట్ అబ్దుల్ షబ్బీర్ ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. 25 సంవత్సరాల నుంచి వివిధ ప్రాంతాల్లో అనేక మంది విద్యార్థులకు దిశా నిర్దేశ: చేస్తూ ఉత్తమ విశిష్ట సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు ఉపాధ్యాయ వృత్తి చేస్తూ సంఘ సేవకులుగా సమాజంలో సేవలందిస్తున్న వారిని అభినందించారు. బిలాల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ఉపాధ్యాయులు ఎండీ అక్రం ఖాన్ గత 25 సంవత్సరాల నుంచి విద్యా రంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు వారికి కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నంగిలి పోలీస్‌స్టేషన్‌లో మదనపల్లె వాసి మృతి

లాకప్‌డెత్ అంటూ కుటుంబసభ్యుల ఆరోపణలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

కర్ణాటక రాష్ట్రం నంగిలి పోలీస్‌స్టేషన్ కస్టడీలో వున్న మదనపల్లె వాసి మంగళవారం మృతి చెందాడు. పోలీసులు చిత్రహింసలు చేసి తన బిడ్డను లాక్‌డెత్ చేశారంటూ కుటుంబసభ్యులు ఆరోపి స్తున్నారు. కస్టడీలో తమ బిడ్డ మృతిపై అనుమానాలు వున్నట్లు కుటుంబభ్యులు తెలిపారు. మదనపల్లె రూరల్ మండల మాలేపాడు పంచాయితీ ఆవులపల్లికి చెందిన శ్రీరాములు కుమారుడు మునిరాజు (25)ను మూడు రోజుల క్రితం ద్విచక్రవాహనాల కేసులో అనుమానితుడుగా భావించి ములబాగిల రూరల్ నంగిలి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అప్పటి నుంచి పోలీస్‌కస్టడీలో వున్న మునిరాజు మంగళవారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం వచ్చింది. దీంతో కుటుంబసభ్యులు నంగిలి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. మృతికి గల కారణాలు తెలియ రావాల్సి వుంది.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడు

ఉపా ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.బి. అంజాద్‌బాష

కడప సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని ఆయన ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. భాష అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుతఎస్.బి. భాష, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈరోజు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మనమందరం కూడా ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఉపాధ్యా య దినోత్సవం సందర్భంగా ఈరోజు ఈ కళాశాలలో తాను ముఖ్యఅతిథిగా రావ డం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కళాశాలలో మీలాగే నేను కూడా 1989 నుండి 1991 వరకు ఇక్కడే ఈ కళాశాలలోనే తాను డిగ్రీ పూర్తి చేశానని చెప్పారు. ఆనాటి రోజులు నాకు గుర్తుకు వస్తున్నాయని మీలాగే ఈ స్థానంలో కూర్చొని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని, ఒక సామాన్యమైన కుటుంబం నుంచి జీవించి ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచలుగా ఎదిగి ఈ దేశానికే రాష్ట్ర పతిగా ఎదిగిన వ్యక్తి ఆ మహానేత సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి మనమందరం కూడా ఆదర్శంగా తీసుకొని మనమందరం కూడా ఆ స్థాయికి ఎదగాలని ఆ దిశగా మనమందరం అడుగులు ముందుకు వేయాలని కూడా చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ప్రస్తుతం మనం ఎంత ఎత్తుకు ఎదిగినా కూడా ఆ ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. తాను కూడా ఈ స్థాయికి ఎదిగినం దుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. ఎప్పటికీ కూడా ఉపాధ్యాయులను మర్చిపోరాదని చెప్పారు. మనకు వెలుగును ఇచ్చిన వ్యక్తులు ఉపాధ్యాయులేనని, ఏ స్థాయికి ఎదిగినా కూడా మనం ఉపాధ్యాయులను గుర్తుంచు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రపతి స్థాయిలో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధ్యాయులను గౌర వించడం జరుగుతుందని అన్నారు. ఎప్పుడైతే మనం ఉపా ధ్యాయులను గౌరవి స్తామో, మన జీవితాలు మన భవిష్యత్తు ఎదిగేందుకు దోహద పడుతుందని చెప్పా రు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యకు ఎంతో ప్రాధా న్యతనిస్తూ అనేక విప్లవాత్మక సంస్కరణను తీసుకొని వచ్చి అనేక పథకాల ద్వారా పేద విద్యార్థులకు చేయూతను ఇస్తూ ప్రతి పేదవాడు కూడా ఉన్నతమైన విద్యను అభ్యసించాలని మన ముఖ్యమంత్రి ఆశయం కూడా అని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అయితే ఏవి ఉన్నాయో అవన్నీ సద్వినియోగం చేసుకొని కష్ట పడి ఇష్టపడి చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయక కచ్చితంగా ఈ కళాశా లకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తారని ఆశిస్తున్నానని అన్నారు. గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల అంటే రాయలసీమలోనే పేరుపొందిన కళా శాల అని చెప్పారు. ఈ కళాశాలలో చదివిన అనేకమంది ఉన్నత స్థానాల్లో ఈరోజు మనం చూస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సి పల్ రమేష్ కూడా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసంగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్‌మహమ్మద్‌షఫీ, నాయకులు తోటకృష్ణ పాల్గొన్నారు.

రెండు వేలిముద్రలతో సతమతం!

మందగించిన రేషన్ పంపిణీ

రాయచోటి సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో తరచూ తీసుకు వస్తున్న కొత్త సంస్కరణలతో సరుకుల పంపిణీకి విఘాతం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభు త్వం డిసెంబర్ వరకు ఉచిత బియ్యం సరఫరా చేయనుంది దీనికి సమాం తరంగా రాష్ట్ర ప్రభుత్వం కిలో రూపాయి చొప్పున బియ్యాన్ని పేదలకు అం దించాల్సి ఉంది. కేంద్రం ఇచ్చే బియ్యాన్ని రాష్ట్రం ఇస్తున్నట్లు చూపుతూ డబుల్ రేషన్‌కు కొన్ని నెలలుగా మంగళం పాడారు. ఇక్కడే చిక్కు వచ్చి పడింది జాతీయ ఆహార భద్రత చట్టం పరిధిలోని అంత్యోదయ, ఎస్సీ, ఎస్టీ వర్గాల రేషన్ కార్డు లబ్దిదారులు కేంద్రం ఇచ్చే బియ్యం కోసం ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పంచదార కోసం మరోసారి ఈ పోస్ యంత్రంలో వేలిముద్ర వేయాల్సి వస్తుంది దీంతో తీవ్ర జాప్యం జరిగి గడువులోగా పేదలకు రేషన్ సరుకులు నూరు శాతం పంపిణీ చేయలేకపోతున్నారు ప్రతి నెల అన్నమయ్య జిల్లాలో 90శాతం వరకే సరుకుల పంపిణీ జరుగుతున్నట్లు తెలుస్తోంది

వాహనాల వద్ద నిరీక్షణకు

ఇంటింటికి రేషన్ ఇస్తామని చెబుతున్న వీధుల్లో వాహనాలు నిలిపి బియ్యం చక్కెర పంపిణీ చేస్తున్నారు దీంతో అక్కడ ఒకేసారి పదుల సంఖ్యలో లబ్దిదారులు నిరీక్షించాల్సి వస్తుంది రెండు సార్లు వేలిముద్రల నమోదు తో లబ్దిదారులు విసుగెత్తి పోతున్నారు తరసు సాఫ్టేర్ లో మార్పులు చేయడం పంపిణీ తలనొప్పిగా మారింది తాజాగా 7.9.1 వెర్షన్తో సరుకులు ఇస్తున్నారు ఈ మార్పులతో సరుకుల పంపిణీ అస్తవ్యస్తంగా మారుతుంది అన్ని సరుకులకు ఒకేసారి వేలిముద్ర తీసుకుంటే పంపి ణీ సులభతరం అవుతుందని కార్డుదారులు కోరుతున్నారు. గతంలో ఉన్న విధానం అమలు చేయాలని ఎండియూ ఆపరేటర్లు నిరసనకు దిగుతున్నారు ప్రభు త్వం మార్పు చేస్తామని హామీ ఇవ్వడంతో సరుకుల పంపిణీ మొదలెట్టారు బియ్యం తీసు కున్న తర్వాత సరుకులు వేలిముద్ర వేసే సమయంలో సర్వర్ స్పందిం చకపోతే కార్డుదారులు వెళ్లిపోతున్నారు తర్వాత సరుకులకు వెళ్లాలంటే ఎండియు వాహ నాలు అందుబాటులో ఉండడం లేదు ఇలా ప్రజా పంపిణీ వ్యవస్థ అవస్థల వల యంలో చిక్కుకుంది త్వరగా సమస్యలు పరిష్కరించకపోతే పేదలు నష్టపోయే ప్రమాదం ఉంది.

సర్వర్ మొరాయింపు

జిల్లావ్యాప్తంగా సర్వర్ మొరాయిస్తుండడంతో రేషన్ సరుకుల పంపిణీకి ఆటంకం ఏర్పడుతుంది పంపిణీ చేయడానికి ఆపరేటర్లు అష్ట కష్టాలు పడు తున్నారు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సర్వర్ స్పందించిన కార్డుదారులు లేకపోవడంతో చాలాచోట్ల పంపిణీ జరగలేదు. సాయం త్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు మళ్లీ అదే పరిస్థితి ఇలా సర్వర్ సమస్య తో ఇబ్బందులు ఎదురవుతున్నాయి కొన్నిచోట్ల ఆపరేటర్లు రాత్రులు పంపిణీ చేస్తున్నారు రోజు ఒక్కో ఎండియు ఆపరేటర్ కనిష్టంగా 150 కార్డులకు సరుకులు ఇవ్వాలి రెండు వేలిముద్రలతో ఇది సాధ్యం కావడం లేదు ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదించాం త్వరలో సమస్యను పరిష్కరిస్తామని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు సర్వర్ సరిగా స్పందించనప్పుడే సమస్య వస్తుంది వేగంగా పేదలకు సరుకుల పంపిణీ చేయాలని కింద స్థాయి సిబ్బందిని ఆదేశించాం నూరు శాతం కార్డులకు సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం అవసరమైతే పంపిణీ గడువును పెంచుతామన్నారు

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలు బదిలీ

కడప క్రైం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

కడప జిల్లా కొత్త ఎస్పీగా సిద్ధార్థ్ కౌషల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎ.జవహర్‌రెడ్డి ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇందులో భాగంగా సిద్ధార్థ్ కౌషల్‌ను కడప జిల్లా ఎస్పీగా నియమించింది. ఇక్కడ పని చేస్తున్న కె.కె.ఎన్.అన్బురాజన్‌ను అనంతపురం జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. సిద్ధార్థ్ కౌషల్ 2012 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయన ప్రకాశం, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో ఎస్పీగా పని చేశారు. అనంతరం ఇటీవల ఆక్టోపస్‌కు బదిలీ అయ్యారు. అక్కడ పని చేస్తున్న సిద్ధార్థ్ కౌషల్‌ను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేసిన బదిలీల్లో భాగంగా ఆయన్ను కడపకు బదిలీ చేసింది. విధి నిర్వహణలో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకోవడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో పని చేస్తూ మంచి సామర్థ్యం కలిగిన ఎస్పీగా సిద్ధార్థ్ కౌషల్ ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. సమర్థవంతమైన అధికారి కావడంతో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో అంబురాజన్‌ను కడప జిల్లా ఎస్పీగా నియమించడం గమనార్హం. అయితే ప్రస్తుతం త్వరలోనే సిద్ధార్థ్ కౌషల్ కొత్త ఎస్పీగా బాధ్యతలు తీసుకోనున్నారు.

కడప జిల్లా ఎస్పీగా సిద్ధార్థ్ కౌశల్
అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా కృష్ణరావ్

ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ఎస్‌పి కృష్ణరావ్

అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా కృష్ణరావ్‌ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇక్కడ పని చేస్తున్న గంగాధర్‌రావు అనంతపురం జిల్లా 14వ బెటాలియన్‌కు బదిలీపై వెళ్లారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత 3వ ఎస్‌పిగా కృష్ణారావు బాధ్యతలు స్వీకరించనున్నారు.

జగన్‌పాలనలో ప్రభుత్వం ఆస్పత్రులకు స్వర్ణయుగం

రాయచోటి ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ ప్రభాతవార్త

జగన్ పాలనలో ప్రభుత్వ ఆస్పత్రులకు స్వర్ణ యుగం వచ్చిందని వై ఎస్ ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలోని దేవలంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాబార్డ్ రూ.43 లక్షల నిధుల వ్యయంతో నిర్మించిన సమావేశపు భవనం ప్రహరీ గోడ నిర్మాణాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగా నికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన పురోగతి సాధిస్తోందన్నారు.రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మా ణాలు ముగింపు దశకు చేరుకున్నాయన్నారు. లక్కిరెడ్డిపల్లె ఏరియా ఆసుపత్రితో పాటు నియోజక వర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సుందరం గా ఆధునీక రించడం జరిగిందన్నారు. రాయచోటి పట్టణంలో 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలుతో పాటు ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజల చెంతకే వైద్యాన్ని అందు బాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుం దన్నారు. ఆరోగ్యశ్రీలో 3255 జబ్బులకు ఉచిత చికిత్స, శస్త్ర చికిత్స అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 50 వేల ఉద్యోగాలను నియమించిన చరిత్ర సీఎం జగనన్నదే నన్నారు.మండలానికొక 108 వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, 104 సేవలను విస్తృతం చేయడం జరిగిందన్నారు.

వైద్య సేవలపై ఆరా...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు పై వైద్యాధికారులు డా .రియాజ్ బేగ్, డా రఫీఉల్లా ఖాన్, డా సుమలత, డా సుభాషిణి, డా కీర్తి రెడ్డిలతో ఎంఎల్ఏ ఆరా తీశారు. చిత్తశుద్ధితో రోగులకు సేవలు అందించాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ సిద్దక రామ చంద్రారెడ్డి, యర్రంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,ఎంపీటీసీలు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, సుబ్బ రాయుడు, సర్పంచ్లు సిద్దక నాగిరెడ్డి, రెడ్డయ్య, రమణయ్య మండల స్థాయి అధికా రులు శంకర్ రాజు వెంకటరమణారెడ్డి అగ్రికల్చర్ ఏవో రమేష్ బాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలం టీర్లు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నాం

వైఎస్ఆర్, అన్నమయ్య సర్వసభ్యసమావేశంలో జిల్లాల జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

కడప సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ కృషి ఫలితంగా వైఎస్ఆర్ జిల్లా.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని.. చెప్పడానికి గర్విస్తున్నామని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. ఇంచార్జి కలెక్టర్ గా.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్సీలు రామసుబ్బా రెడ్డి, రామగోపాల్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జెడ్పి సీ-ఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పిటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాం గం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయి లో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికా రులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయా లని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతోందని, ఇంకనూ ఏవైనా పెండింగ్ ఉంటే.. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పని చేయా లన్నారు. అనంతరం.. సమస్యలను సంబందిత శాఖల అధికారులు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన నిలపాలని కోరారు.

జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసిలు లేవనెత్తిన పలు అంశాలకు జేసీ వివులంగా వివరించారు. పెండింగ్ లో ప్రయారిటీ బిల్డింగుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని.. ఆ దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.

గురువులకు సన్మానం

అంతకు ముందు... డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఆయన చిత్ర పటానికి సభాధ్యక్షులు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. జిల్లాలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.

అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు.

విజ్ఞానాభివృద్ధికి గురువు పునాది

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీషా

రాయచోటి సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విజ్ఞానాభివృద్ధికి గురువు పునాదిలాంటివారని... నా ఉన్నతకి దోహద పడింది గురువులే అని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని లయ గార్డెన్స్ హాలులో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తంలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ (మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వం అందించే పింఛన్లు ప్రజలకు ఒక వరం

నూతన పింఛన్ల మంజూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు 45 ఏళ్లు నిండిన మహిళలకు ఉత్సం అందించే పింఛన్లు ఒక వరం లాంటివని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ అధ్యక్షతన నూతనంగా మంజూ రైన లబ్దిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పింఛన్లు ఆర్థికంగా వృద్ధులకు వికలాంగు లకు వితంతువులకు 45 ఏళ్లు నిండిన మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో 65 ఏళ్లకు పింఛన్లు మంజూరు చేసే వారిని అది కూడా ఒక ఇంట్లో ఒకరు మరణించిన తర్వాతే మరొ కరికి పింఛన్ మంజూరు అయ్యేవని, పింఛన్లు అందుకోవాలంటే ఒక రోజంతా వేచి చూడాల్సి వచ్చేదని ఆయన తెలిపారు. కానీ జగన్ అధికారం చేపట్టిన అనంతరం ఐదేళ్లు తగ్గించి 60 ఏళ్లకే పింఛన్ మంజూరు చేశారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో మరింత మందికి మేలు జరిగిందని, అలాగే పింఛన్ డబ్బు కోసం వేచి చూడకుండా లబ్దిదారుల ఇంటికి ఉదయాన్నే వాలంటీర్ ద్వారా పింఛన్ పంపిణీ చేస్తున్నా మన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి 1000 రూపాయ లు పింఛన్ అందించే వారిని చివరి 4 నెలలు మాత్రమే 2వేల రూపాయలు అందించారన్నారు. కానీ జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే 2వేల నుండి ప్రతి సంవత్సరం 250 పెంచుతూ 3వేల రూపాయల వరకు పింఛన్ అందిస్తామన్న ఆమెని అమలు పరుస్తున్నామన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వానికి నేటి జగన్ ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్ర ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం రూరల్ పరిధిలో నూతనంగా మంజూరైన 635 మంది లబ్దిదారులకు పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి ఎంపీడీవో వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేలు నారాయణ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

కడప, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఎంతో అద్భుతంగా నిర్వహించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆ మహాను భావున్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రతి ఉపాధ్యాయుడు కలిగి ఉండాలని పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్ తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి పండగ సందర్భంగా పాఠశాలలో పండగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు శ్రీకృష్ణుని, రాధా, గోపికలతో అందంగా ముస్తాబు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్‌తో పాటు ఏజీఎం నజీర్ అహ్మద్, అకడమిక్ డీన్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి, పావనీ, రాజేశ్వరి, పాఠశాల ఏవో శ్రీనివాసులు, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ రఘురాజ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీయడం తగదు

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

తమిళనాడుకు చెందిన ఉదయగిరి స్టాలిన్ సనాతన ధర్మం గురించి కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ హిందూ ధర్మాన్ని సనాతన ధర్మాన్ని వేలెత్తి చూపుతూ న్యాయ వ్యతిరేకంగా ఉన్నట్లు వైరల్ జబ్బులతో పోల్చుతూ వాటిని తీసివేయాలని ప్రతిపాదిస్తూ యావత్తు హిందువుల సనాతన ధర్మం ఆచరించే కోట్లాది ప్రజల మనోభావాలకు భంగం కలిగించేలా ప్రదర్థించారని బుశెట్టి శ్రీరాములు కుమారుడు బుశెట్టి రామ్మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు 1వ పట్టణ పోలీసు స్టేషన్ సీఐకి ఆయన ఈ సందర్భంగా మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫిర్యాదు మేరకు యావత్తు జిల్లా సనాతన వాదుల ఫిర్యాదుగా భావించి స్వీకరించి ఉదయనిధి స్టాలిన్‌పై అతని అనుచరులపైన చట్టపరమైన చర్యలు తీసుకొని సనాతన హైంధవ ధర్మాన్ని కాపాడాలని ఆయన కోరారు.

ఎస్ఆర్ఐటీలో ఘనంగా టీచర్స్ డే

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది గర్వించదగినదని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని బతకలేక బడిపంతులు అనే విధంగా కాకుండా బతకడం నేర్పించే వాడే టీచర్ అన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, డీన్ డా.వై.సుబ్బారెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డా.సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి

– వైవీయూ మాజజీ ప్రధానాచార్యులు సాంబశివారెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

డా.సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైవీయూ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జి.సాంబశివారెడ్డి అన్నారు. స్థానిక నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల మానవతా సంస్థ నగర అధ్యక్షులు పి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గురు పూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సాంబ శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలిపారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ అధ్యాపకులను ఘనంగా సత్కారం చేయడం జరిగింది. కార్యక్రమంలో కేంద్ర నియంత్రణ కమిటీ డైరెక్టర్సు రాటాల గోపీ, రామానుజులురెడ్డి, సెక్రటరీ లక్ష్మీ నారాయణ రెడ్డి, జాయింట్ సెక్ర టరీ ప్రతాప్‌రెడ్డి, ఈసీ మెంబర్లు వినోద్‌కుమార్‌రెడ్డి, సమ్మెట సత్యనారాయణ, సలహా మండలి సభ్యులు బాల ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గురువులే సమాజపు మార్గదర్శకులు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

పులివెందుల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు డా.దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వేంపల్లె మండల పరిధిలోని తాళ్లపల్లె పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి , పలువురు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శివ పార్వతి, రామాంజనేయులు, శ్రీనివాసులురెడ్డి, ముని, నాగలక్ష్మి, భగవద్గీత, సింగిరెడ్డి సాంబశివయ్యను కూడా దాసరి రవిశంకర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో గుంటి మధుసూదన్, డా.మౌనీష్, జనసేన పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

విజ్ఞానాభివృద్ధికి గురువు పునాది

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ... జిల్లా ఏర్పడిన తర్వాత రెండవసారి ఇంత పెద్ద ఎత్తున గురుపూజోత్సవం వేడుకలు నిర్వహించిన విద్యాశాఖకు అభినందనలు తెలిపారు. గురుబ్రహ్మ.....గురువిష్ణుః...గురుదేవో మహేశ్వరః అని గురువుని దేవుడితో పోల్చడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఆస్థానం గురువుదేనన్నారు. గురువు ఒక మార్గదర్శనం. గురువు లేకుండా ఎవరూ ఒక లక్ష్యాన్ని సాధించలేరు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది దేశం గర్వపడేలా చేస్తోంది గురువులే. మంచి స్థానం ఈ రోజు గురువులకు ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులందరికీ కలెక్టరు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే... భవిష్యత్తు నిచ్చేది గురువులని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నడక, నడత, నేర్పించి భవిష్యత్తులో ఎలా ఉండాలని తీర్చిదిద్దే వ్యక్తులు మన గురువులన్నారు. భవిష్యత్తులో గురువులకు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. విద్యారంగంలో ప్రభుత్వం గొప్ప మార్పులు చేసిందని తెలిపారు. డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం మాట్లాడుతూ... గురువులు సమాజ నిర్మాతలు. నిత్యం తనను తాను మలుచుకుంటూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం గురువుల బాధ్యత అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేసి దేశం గర్వించే స్థాయిలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

జిల్లా వ్యాప్తంగా 93 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను కలెక్టరు గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ఘనంగా స్కత్కరించి, జ్ఞాపికా ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉదయనిధి వ్యాఖ్యలు

గాలివీడు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని మండల బీజేపీ అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనువాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులో అధికారం చేపట్టి నప్పటి నుంచి హిందూ మతంపై దేవాలయాలపై దాడు లు చేస్తున్న డి.యమ్.కే ప్రభుత్వ పెద్దలు, రెండు రోజులకు ముందు ఒక మతపరమైన సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి కొడుకు ఉదయనిధి స్టాలిన్ కూడా సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని మాట్లాడటం చూస్తుంటే వారికి హిందువులన్నా,హిందూ ధర్మం అన్న ఎంత విద్వేషం ఉందో అర్థం అవుతోందని అన్నారు. అధికారంలో ఉన్న ఇటువంటి వేర్పా టు వాదుల పార్టీలు ప్రజల సమస్యలపై చర్యలు తీసుకోకుండా, హిందూ ధర్మంపై కారుకూతలు కూస్తూ, మత విద్వేశా లను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని అనుకోవడం వారి మానసిక పరి ణితికి అద్దం పడుతోందని, కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎర్రనాగు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

గాలివీడు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సనాతన సంప్రదాయాలను అనుసరిస్తూ భారతీయ ఇతిహాస ములు, పండుగలను నేటి తరం విద్యార్థులకు తెలియజెప్పాలని కరెస్పాండెంట్ షింటో ఇమ్మానియల్, సైజు థామస్ పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రవిచంద్ర పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం విద్యార్థులు గోపిక, కృష్టుల వేషధారణలలో ఆకట్టు కొన్నారు. స్కూల్ ప్రాంగణం అంత బృందావనాన్ని తలపించింది. ఉట్టికొట్టే కార్య క్రమం ఎంతగానో అలరించింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నూతన్ నాయక్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ జూనియర్ కళాశాల సి.కె. దిన్నె మండలంలో ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా నడుపు తున్న కూడా జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం బాలికలకు అనుమతి పొందిన కళాశాలలో కాకుండా అనుమతి పొందిన కళాశాలలో కాకుండా అనుమతి లేని చోట బాలికల కళాశాల పేరిట తల్లిదండ్రులను మోసం చేస్తూ వరి దగ్గర నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేసుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా ఆర్ఐఓకు తెలిసినపపటికీ నిర్లక్ష్యం చేస్తూ చోద్యం చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ కూడా నారాయణ విద్యా సంస్థలకు బాలికల కళాశాల పేరిట అనుమతులు రాలేదని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయడంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వారు తెలిపారు. మరో పక్క నగరంలోని హరిటవర్స్‌లో ఉన్న జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ రాత్రి 8 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య పాల్గొన్నారు.

వార్షికోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

నగర పంచాయతీ పరిధిలోని రైల్వేగేటు సమీపాన ఉన్న శ్రీరాధాకృష్ణ మందిరం ఏడవ వార్షికోత్సవ వేడుకల ఏర్పాట్లను మంగళవారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పరిశీలించారు. ఈనెల 7వ తేదీ కృష్ణాష్టమి రోజున వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మీడియాతో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 5.30 గంటలకు సుప్రభాతంతో ప్రారంభం అయిన గోపూజ, మూలమూర్తికి అభిషేకం, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, కుంకుమార్చన, నక్షత్ర కుంభహారతి, వేదస్వస్తి, తీర్థ ప్రసాద విని యోగం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఎద్దుల బండలాగుడు పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు, అల్లెం గుడు, ఉట్టికొట్టే తదితర పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. చిన్న పిల్లలతో శ్రీకృష్ణ వేషధారణలను చేపట్టిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. వార్షికోత్సవ వేడుకలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు పొంది కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని ఆయన కోరారు. కార్యక్రమంలో మండ అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఆసుపత్రి మా.ఈ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, తెలుగు యువత మాజీ అధ్య క్షుడు దివాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, శంకర్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గురువులను గౌరవించాలి

బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరం గురువులను గౌరవించాలని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాం డెంట్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్, రామ్మోహన్ రెడ్డి అన్నారు, సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా గురుపూజో త్సవం నిర్వహించడం జరుగుతున్నది. దానిలో భాగముగా పాఠశాల ప్రిన్సిపల్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ గౌరవ సలహాదారుడు రామ్మోహన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా శాలవా, పూలమాల, కానుకలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ -ఉపాధ్యాయులు సురేష్ తెలుగు పండిట్, మల్లికార్జున్ యాదవ్ , కరీం భాషా , ప్రతాప్, శివరామ్ ,సురేంద్రారెడ్డి మరియు వసంత, మౌనిక ,దేవి, కరిష్మా , సునీత, యశోద, శశిరేఖ ,పరిమళ, సుజాత మొదలగు టీచర్లను విద్యార్థిని విద్యార్థుల మధ్యలో ఘనముగా సన్మా నించడం జరిగినది. పాఠశాల ప్రిన్సిపాల్ కాకా. సుబ్రహ్మణ్యం యాదవ్ భావి భారత పౌరులు అయిన విద్యార్థులను మంచిగా చదివి తల్లిదండ్రులకు ,పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకు రావాలని తెలియజేయడం జరిగినది. కార్య క్రమం చివరిలో విద్యార్థినీ -విద్యార్థులకు ఉపాధ్యాయులు మిఠాయిలు పంచడం జరిగినది.

గురువు లేని విద్య శోభించదు

కమలాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా అధ్యాపకులు సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డా.పల్లా కృష్ణ మాట్లాడుతూ గురువు అనే వాడు ప్రతి ఒక్కరి హృదయాల్లో తన స్థానాన్ని పదిలం చేసుకుంటాడని గురువు లేని జీవితం అంధకారమన్నారు. మన పురాణ ఇతి హాసాల్లో కూడా గురువు ను పరబ్రహ్మగా గొప్పగా కొనియాడారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డి.వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అరుదైన బహుమానం గురువు అలాంటి గురువును ప్రతి రోజూ స్మరణకు తెచ్చుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సి.అయ్యవారు ఎన్‌సీసీ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

కడప సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష అన్నారు. గురువారం స్థానిక ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో (పాతమున్సిపల్ ఆఫీసు) వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష మాట్లాడుతూ .... పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే తగు పరిష్కార చర్యలు ఉంటామని అన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. కడప నగరానికి చెందిన కొంత మంది తమకు వినికిడి యంత్రాలు అవసరమని ఉపముఖ్యమంత్రిని ఆశ్రయించగా ఆయన వెంటనే స్పందించి వారికి వినికిడి యంత్రాలను అంజాద్ బాషా చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా తోపాటు స్థానిక కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ,జహీర్ నాయకులు పస్తం అంజి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవాలి

వీరబల్లి సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతి పెద్ద నేరమని దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ ప్రముఖ న్యాయ వాది రవి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మూమెంట్ ఇండియా, విఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మనుషులను అపహరించి వేర్వేరు ప్రాంతాల్లో విక్రయించడం నేరమ న్నారు. ముక్యంగా యువత ఇంటర్నెట్, మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారని అలాంటి ఉచ్చులో పడకుండా ప్రజ లను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో విఆర్డీఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, కళాశాల సిబ్బంది గీత, అంజలి, హరిత తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్‌విల్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే వేడుకలు

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ వారు టీచర్స్ డేని వసంతపేటలోని మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిం చారు. అక్కడ ఉన్న హెడ్మాస్టర్ అయిన విద్యావతికి అలాగే రవిశంకర్ మాస్టర్ కి వారు చేసిన సేవలు గుర్తించి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్‌క్లబ్ సెక్రెటరీ పెద్ద గంగన్న, ఉషారాణి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి మొట్టమొదటి భారతరత్న అవార్డు గ్రహీత రాధాకృష్ణన్ చేసిన సేవలు గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ సెక్రెటరీ ఉషారాణి,ట్రెజరర్ అనురాధ సభ్యులు కళ్యాణి,సవిత, గరిషపాటి లక్ష్మీదేవి, స్నేహ, వరుణ్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

గాలివీడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకొని అన్నమయ్య జిల్లా పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కరిమిరెడ్డి గారి పల్లెలో పని చేయుచున్న తోట కుసుమ కుమారికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అవార్డు దక్కడానికి ప్రధాన కారణాలు ఆమె వెలిబుచ్చారు. ముఖ్యంగా క్రమశిక్షణతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. పాఠ్య అంశాలను, ప్రభుత్వ కార్యక్రమాలు అన్నిటిని సక్రమంగా అమలు చేయడం లోనూ చురుకుగా పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలోనూ పాఠశాలలో మౌలిక వసతులను సమకూర్చడంలోనూ విశిష్ట కృషి చేశానన్నారు. ఈ అవార్డు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

గోపికృష్ణలో గురుపూజోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు దొరసానిపల్లెలోని గోపికృష్ణ సెంట్రల్ స్కూల్‌లో గురుపూజో త్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ,ప్రిన్సిపాల్ గంగయ్య ఆధ్వర్యంలో గోపికృష్ణ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజు న గురుపూజోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు 1888 సంవత్సరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మించారని 1962లో భారత ప్రభుత్వం రాష్ట్రపతిగా నియమించింది అన్నారు ఆయనలోని ఆదర్శ గుణాలు విద్యార్థులు స్ఫూర్తినిచ్చాయన్నారు. మహానుభావుని జయంతి రోజున భారత జాతీయ ఉపాధ్యాయ సంఘం గురుపూజోత్సవ దినంగా ప్రకటించడం సంతోషకరమన్నారు కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేపల్లి 135వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం స్థానిక రామే శ్వరం బాలబాలికల గ్రంథాలయంలో మంగళవారండాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం విశ్రాంత వైమానిక దళ అసిస్టెంట్ ఇంజనీర్ యం. వెంకట కొండయ్యలు విచ్చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ భారత జాతీయ ఉపాధ్యాయ సంఘం ఆయన జయంతి రోజు ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారన్నారు. కార్యక్రమంలో గ్రంథా లయ రికార్డు అసిస్పెంట్ ఇబ్రాం సాహెజ్, అకౌంటెంట్ కె. కృష్ణయ్య, రవిచంద్ర శ్రీనివాసులు రెడ్డి, రవిశంకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు మదర్ థెరిసా

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

సేవకు మారుపేరు అమ్మ మదర్ థెరిసా అని దాన్ బొస్కో రెక్టార్లు జార్జి, విద్యా సాగర్‌లు అన్నారు. మంగళవారం మదర్ థెరిసా వర్ధంతిని పురస్కరించుకొని శాంతి సేవా సొసైటీ వ్యవస్థ అధ్యక్షులు మడగలం ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎస్ రోడ్డు కార్పొరేషన్, ఎస్పీజీ చర్చి వద్ద ఉన్న మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ థెరిసా గొప్పదనాన్ని వివరించి ఆమె ఎందరికో స్ఫూర్తి దాయకమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో శాంతి కమిటీ అధ్యక్షుడు నీరోల్ల మోహన్, మొల్ల జార్జీ, డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

ఖాజీపేట సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఖాజీపేట మండలం రావులపల్లె సచివాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా రావుల పల్లే సచివాలయ పరిధిలో కొత్తగా13 పింఛన్లు మంజూ రయ్యాయని అందులో

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించడంలో ఆశాల పాత్ర కీలకం

– సూపరింటెండెంట్ పవన్‌కుమార్

కలికిరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడడంలో పంచాయతీలలో పనిచేసే ఆశ కార్యకర్తల పాత్ర కీలకమని కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ వై.పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా కార్యకర్తల సమావేశానికి సూపరింటెండెంట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ పీహెచ్‌సీ సిబ్బంది, సీహెచ్‌సీ సిబ్బందిల సమన్వయంతో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులకు వైద్య సేవలపై అవగాహన కల్పించి ప్రభుత్వం అందించే పోషక ఆహారాలు సకాలంలో ఆశా కార్యకర్తలు అందించి తల్లీ బిడ్డలు క్షేమంగా ఉండే విధంగా చూడాలన్నారు. గర్భవతులకు, చిన్నపిల్లలకు ఏ చిన్న సమస్యలు తలెత్తినా వెంటనే వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందేలా ఆశా కార్యకర్తలు పని చేయాలని సూపరింటెండెంట్ సూచించారు. అదే విదంగా గర్భవతులు, చిన్నపిల్లలకు సకాలంలో టీకాలు వేయించుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధికారిని కావ్యగంధ, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కలికిరిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కలికిరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు నిర్వహించారు. కలికిరి, చదివేవాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సహదేవ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం ఉపాధ్యాయులకు మెమొరాండాన్ని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సహదేవ అందజేశారు. దీంతో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం విజయవంతం జరిగింది.

తంబళ్లపల్లె వీఆర్వో శ్రీరాములు బదిలీ

తంబళ్లపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె వీఆర్వోగా పని చేస్తున్న శ్రీరాములు పెద్దమండెం మండలం ముసలికుంటకు బదిలీ అయినట్లు తహసీల్దారు శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. ముసలికుంట వీఆర్వోగా పనిచేస్తున్న ప్రతిమను తంబళ్లపల్లెకు బదిలీపై వస్తున్నట్లు మదనపల్లి ఆర్డీవో కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

పౌష్టికాహారంతోనే పిల్లలకు ఆరోగ్యం

సిడిపిఓ సుజాత

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ సుజాత తెలిపారు. మంగళవారం బసినికొండ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యతను గురించి అనుబంద పోషణ ఆహారం గురించి వివరించారు. తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని ఇవ్వాలని తెలిపారు. బాలమృతం ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు పిల్లలకు గుడ్డు, పాలు దూరం పెడుతుందన్నారు. ప్రతి తల్లి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చంద్రకాంత, కర్యాకర్తలు హేమ, పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే

గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి ఎదుగుదలకు కృషి చేసేవారిలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బా షా అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యలయంలో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యా యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృతిల్లో వుండి రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం అనవాయితీ అన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపే ఉపాధ్యాయుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేదన్నారు. ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా, వారందరనీ తయారు చేసే వృతి మాత్రం ఉపాధ్యాయ వృత్తే అన్నారు. అటువంటి ఉపాధ్యాయులను సన్మానించటం తన అదృష్టంగా బావిస్తున్నానన్నారు. విద్య మొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, వైద్యంకు అధిక ప్రాధ్యానత ఇవ్వటం జరుగుతోందన్నారు. వందశాతం అక్షరాస్యత సాధించటం కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అములు చేయటంతో పాటు, విద్యార్థులకు మంచి పౌష్టికాహారం ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుమూర్తి, ఎంపిపి వెలుగు రెడ్డెమ్మ, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు పోకల మదుసూధన్, వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకుడు మోహన్‌రెడ్డి, యూటిఎఫ్ సుధాకర్‌నాయుడు, ఎంటిఎఫ్ రఘు, మార్కెట్ కమిటీ సభ్యులు తట్టిశ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

పట్టణంలోని పలు చోట్ల ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమ్మవీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కోక నీ్వనర్ రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. వివిధ పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంతి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సర్వేపల్లె రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

సారా అమ్మకాలు అడ్డుకొన్నందుకు ఎక్సైజ్ సిబ్బందిపై దాడి

రామసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

అక్రమంగా సారా విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లిన ఎక్సైజ్ సిఐ సరితారెడ్డిపై దాడి చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకొంది. రామసముద్రం మండలం దళితవాడలో మంగళవారం అక్రమంగా సారా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే ఎక్సైజ్ సిఐ సరితారెడ్డి, తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోగా పోలీసుల సమచారాన్ని పసిగట్టిన సుబ్రమణ్యం, అనీల్, నాగరాజులు సిఐపై ఎదురుదాడికి దిగారు. సిఐ సెల్‌ఫోన్ లాక్కొని సిబ్బందిపై దాడిచేసి పరారయ్యారు. దీంతో సిఐ మద్యం ప్యాకెట్టు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్ఐ చంద్రశేఖర్ కేసు వారిపై కేసు నమోదు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు.

కన్నెమడుగు అభివృద్ధి మండలానికి ఆదర్శం

– ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీలో జరిగిన అభివృద్ధితో సర్పంచ్ శ్యామలమ్మ మండలానికి ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. మంగళవారం కన్నెమడుగు, మర్రిమాకులపల్లి పంచాయతీలలో సర్పంచులు శ్యామలమ్మ కుమారుడు చిన్నబాబు, జ్యోతి, ఎంపీటీసీ మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు గడప గడపకు తిరిగి సమస్యలపై ఆరా తీశారు. మూ సర్పంచులు ఏ సమస్య అయినా అప్పటికప్పుడే తమ సొంత నిధులు సైతం ఖర్చు చేసి పరిష్కరిస్తున్నారని మాకు ఎలాంటి సమస్యలు లేవని చెప్పడం గమనార్హం. గ్రామాల్లో సమస్యలు లేకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో సర్పంచులు చేస్తున్న కృషిని కొనియాడగా అధికారులు తమకు శ్రమ తగ్గిపోవడంతో సంతోషంగా పల్లెబాట నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి సర్పంచ్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్లు కోటిరెడ్డి కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ బాబురెడ్డి, రాజారెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, వై.శివారెడ్డి, నరేందర్‌రెడ్డి, వైవీ రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు భార్గవ రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, గంగిరెడ్డిపల్లి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం గంగాదర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, కార్యదర్శి సుశీల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తమలపాకుల అలంకరణలో ఆంజినేయస్వామి

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

పట్టణంలోని వరాల ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా వరాల ఆంజనేయస్వామికి తమలపాకుల అలంకరణ చేశారు. ఈ అలంకరణలో భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. గత శ్రావణ శనివారంలో కూడా స్వామివారికి 1008వడలతో అలంకరణ చేయడం జరిగింది. శ్రావణమాసం నెల ప్రారంభం నుంచి వరాల స్వామి ఆంజినేయునికి ప్రతిరోజూ వివిధ అలంకరణలు చేస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. తమలపాకుల ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకొని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సబ్‌రిజిష్టర్ కార్యాలయం ఎదుట జనసేన నాయకులు నిరసన

మదనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

మదనపల్లె సబ్‌రిజిష్టర్ కార్యాలయం ముందు జనసేన పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ రాయలసీమ కోక నీ్వనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలనో జనసేన నాయకులు, కార్యకర్తలు కలసి దస్తావేజుల లేఖరుల సమక్షంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా రాందాస్‌చౌదరి మాట్లాడుతూ పాత రిజిష్ట్రేషన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు చేపట్టకపోగా పరోక్షంగా లక్షలాదిమంది జీవనం పొందుతున్న దస్తావేజులు లేఖరులు జీవనానికి ఇబ్బందిపెట్టడాన్ని మానుకోవాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని రద్దు చేయాలని, ఈ స్టాంప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, లక్ష్మీపతి, జగదీష్, లోకేష్, జంగాల గౌతం,లక్ష్మినారాయణ, దస్తాలేకరులు గుణశేఖర్, రాజేంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఉమాను కలసిన బిఅండ్‌బి బ్రదర్స్

తంబళ్లపల్లె నియోజకవర్గంపై మాజీ మంత్రి ఆరా

కురబలకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి దేవినేని ఉమాను తంబళ్ళపల్లె నియోజకవర్గం కురబలకోట మండలానికి చెందిన మైనార్టీ నాయకులు రియాజ్‌ఖాన్‌బాబు, బావాజాన్‌లు (బిఅండ్ బి)లు రెండురోజుల క్రితం కలిశారు. కండీషన్ బెయిల్‌పై జామీనుపత్రాలు సమర్పించేందకు మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంకు మాజీమంత్రి రావడంతో విషయం తెలుసుకొన్న తంబళ్లపల్లె మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. దేవినేని ఉమా బావాజన్, రియాజ్‌లతో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని టిడిపి పార్టీ విశేషాలపై క్షుప్తంగా ఆడిగి తెలుసుకొన్నారు. దీంతో ఆప్యాయంగా బావాజాన్, రియాజ్‌బాబులును ఆయన పలకరించారు. కొద్దిసేపు మంతనాలు సాగాయి. అనంతరం మంత్రిరాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

పీఎంఎఫ్ఎంఈతో మహిళాభివద్ధి

పీలేరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్తః

ప్రధానమంత్రి ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఎన్ఆర్‌లో చదువుతున్న మూడవ సంవత్సరం సైన్సు విద్యార్థులు మాట్లాడుతూ మహిళలకు, నిరుద్యోగయువతీ యువకులు ఆర్థికంగా స్థిరపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వారికి ఉన్న పరిజ్ఞానాన్ని ఆధునిక పరిజ్ఞానం జోడించి వ్యాపారాన్ని సమున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సంకల్పించిందని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ యొక్క అభివద్ధికి లేదా నూతన పరిశ్రమ స్థాపనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.వ్యాపార అభివద్ధికి కావలసిన పరికరాల కొనుగోలుకు అయ్యే ఖర్చులో 10 శాతం మాత్రమే లబ్ధిదారులు పెట్టుబడిగా 35 శాతాన్ని సబ్సిడీగా 55 శాతాన్ని బ్యాంకు నుంచి రుణం పొందవచ్చునని తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుకు 10లక్షలు లేదా పాసింగ్ రంగానికి సంబంధించి మూలధనంలో 35 శాతం రైతు ఇవ్వడం జరుగుతుం దని తెలియజేశారు. బియ్యం పిండి రైస్ బ్రాన్ ఆయిల్, నూడిల్స్ , పిండి, అప్ప డాల ప్యాకెట్లు, మామిడి జ్యూస్, వేరుసెనగ పప్పు ఆహార ఉత్పత్తులు తయారు చేసుకునేందుకు తగిన మూలధనాన్ని లోన్ రూపలో సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా గ్రామస్తాయిలో అవగాహన కార్యక్రమాలు తమ ఇంటెన్సివ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్తులు తేజస్వి, రుషిశ్రీ, రెడ్డి ప్రసన్న, లక్ష్మీ ప్రసన్న, కేశవ, శివమణి, వెలుగు సీసీ రామచంద్ర, సంఘమిత్ర మహిళలు పాల్గొన్నారు.

శ్రీనాథపురం కాలనీలో నూతన మోటరు ఏర్పాటు

పీలేరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్తః

పట్టణంలోని శ్రీనాథపురం కాలనీలో మోటరు మరమ్మతులకు గురికావడంతో స్థానిక సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా స్పందించి నూతన మోటరు అమర్చి ప్రజల దాహార్తిని తీర్చారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే మా దష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కషిచేస్తామన్నారు. అభివద్ధి చూసి మళ్లీ ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో ఈఓ ప్రసాద్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, మునీర్, నాయకులు బోదేషా తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో అధ్యక్షులుచే పెన్షన్లు పంపిణీ

రామసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని కెసిపల్లె పంచాయితీ కేంద్రంలో నూతన పెన్షన్లును సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డిచే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా గ్రామ పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క పెన్షన్ రూ.2750లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల కోసం సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పార్టీలకు అతీతంగా, కులమత బేదాలు లేకుండా సంక్షేమ పథకాలు జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, వైసిపినాయకులు లక్ష్మానారాయణ, కార్యదర్శి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

రామసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలకు ఓ వరంలాంటిదని మండల కన్వీనర్ భాస్కంగౌడు పేర్కొన్నారు. ఎంపిడిఓ కార్యలయంలో ఎలావనెల్లూరు పంచాయితీలోని గోపాల్‌రెడ్డికి సిఎం సహాయనిధి కింద రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమం అర్హులకు అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని కొనియాడారు.కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, కన్వీనర్ భాస్కర్‌గౌడు, వైస్ ఎంపిపి రమణారెడ్డి, తహశీల్దార్ దైవరాజన్, ఎంపిడిఓ నారాయణ స్వామి, డిటి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఉదయశంకర్‌రెడ్డి, రెడ్డప్పనాయుడు, సుబ్బారెడ్డి, ఆనంద, ఎంపిటిసి రెడ్డప్ప, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్‌గా మస్తాన్

రామసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

రామసముద్రం మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్‌గా తపాలా మస్తాన్ ఎన్నికయ్యారు. సచివాలయం-2లో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన 14మంది వార్డుసభ్యులు రామసముద్రం పంచాయితీలో ఉండగా 8మంది సభ్యులు ఆయనను బలపరచగా ఎన్నికల అధికారి ఆంజనేయులు తపాలా మస్తాన్‌ను ఉపసర్పంచ్‌గా ఎన్నికచేసి ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనకు వార్డుసభ్యులు పదిమంది వైసిపి వార్డుసభ్యులు కూడా బలపరిచారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి ఉపసర్పంచ్‌గా ఎన్నుకోవడం చాలా సంతోషకంగా ఉందన్నారు. పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.సమావేశంలో ఎంపిపి కుసుమకుమారి, కన్వీనర్ భాస్కర్‌గౌడు, కోలా హరినాథ్, బండ్లోల్ల ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఈఓ ఆర్డి షబానాబేగం, కార్యదర్శి లావణ్య, నాయకులు క్రిష్ణప్ప, నారాయణస్వామి, మంజుల, మస్తాన్, సర్దార్‌బాషా, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

గురువుల అందించే జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

విద్యార్థులకు గురువులందించే జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధాక్రిష్ణన్ అందించిన సేవలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండుకార్లు ఢీ ఐదుగురు ఉపాధ్యాయులకు గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

బి.కొత్తకోట మండలంలోని కొత్తపల్లెక్రాస్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండుకార్లు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో ఐదుమంది ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. వీరి చికిత్సల నిమిత్తం 108లో మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. మదనపల్లెకు చెందిన మస్తానీ, ప్యారేజాన్, అమీన్‌బి, మరో ఇద్దరు టీచర్లు పిటిఎం జడ్పిహైస్కూల్‌లో పనిచేస్తున్నారు. వీరంతా కలసి కారులో మదనపల్లెనుంచి పాఠశాలకు విధులకు వెలుతుండగా బి.కొత్తకోట మండలం కొత్తపల్లిక్రాస్ వద్ద మరో కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయులను 108 సిబ్బంది హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరందరికి అత్యవసర చికిత్సలు చేస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

గురువులు అందించే జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు చిటికి రాజశేఖర్‌రెడ్డి

కురబలకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

విద్యార్థులకు గురువులందించే జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, మనోవికాసానికి జ్ఞానం మూలాదారమని సైన్స్ ఉపాధ్యాయుడు చిటికి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అన్నమయ్యజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కలెక్టర్ గిరీషా పిఎస్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకొన్నారు. మండలంలోని తెట్టు జిల్లా పరనిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం జరిగింది. ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధాక్రిష్ణన్ అందించిన సేవలను ఆయన వివరించారు. కురబలకోట మండలం వేపల్లెలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తూ సమాజానికి సేవ చేయాలన్న లక్ష్యంతో దివ్య జ్ఞాన సేవా సమితి సంస్థను ఏర్పాటు చేశాడు. ఇందులో పేద విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు విద్యకు కావాల్సిన పేదలకు తన వంతు సాయం చేస్తూ అందరిచేత మన్ననలు పొందుతున్నాడు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే 277మందికి ఫించన్లు పంపిణీ

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నూతనంగా మంజూరైన 277మందికి వివిధ రకాల ఫించన్లు మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా అందజేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మండల ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి ప్రమీల రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా గురు పూజోత్సవం లక్కీరెడ్డిపల్లి మండల సభా భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా ఎంపీపీ యం. సుదర్శనరెడ్డి, ఎంపీటీసీ సైద్ అమీర్ మండల విద్యా శాఖ అధికరులు చక్రీనాయక్, వెంకటసుభయ్య మానవతా చైర్మన్ బాలసుబ్రమణ్య, మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, కో చైర్మన్ శివశంకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఆర్ శివయ్య,అధ్యక్షులు వి వి రమణారావు, కార్యదర్శి రాముడు,, కోశాధికారి రవిశంకర్,పాలుగొన్నారు ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడు

హనుమంతునికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

బద్వేల్ పట్టణంలోని ఆంజనేయ నగర్‌లో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం ఆలయ అర్చకులు జయ సింహ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చనతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు, శ్రావణమాసం సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి వారికి వివిధ రకాల డ్రై ఫ్రూట్ తో చేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకునే విధంగా నిలిచింది, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కయా కర్పూరం సమర్పించుకుని తమ మొక్కలను తీర్చుకున్నారు, అలాగే సిద్దవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం, సింధూరం అర్చన ఆకు పూజతో పాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించడం జరిగింది, పలువురు ఉభయ దాతలు స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ కమిటీ వారు ప్రత్యేకత ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, మాలేపాటి నాగేంద్ర, రాగి మాన్ ప్రతాప్ కుమార్, రామ గంగిరెడ్డి ,గుబ్బ వెంకటసుబ్బయ్య, సముద్రాల పుల్లయ్య తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బిమఠం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వరుణ్ హైస్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ ఎలిచర్ల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి మేమెంటో షాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలను ప్రధానోపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ మరియు పాఠశాల సిబ్బంది రామయ్య, మహానందప్ప, నాగార్జున, రామచంద్ర, రవికాంతరెడ్డి, కళ్యాణి, రమాదేవి, శ్రావణి, భారతి, సునీత,మరియు సౌజన్యలను కూడా ఘనంగా సత్కరించడం జరిగినది. గురువు అంటే అజ్ఞానాన్ని అంధకారాన్ని తొలగించి బ్రహ్మవిద్య అనే ప్రకాశాన్ని శిష్యులకు అందించేవాడు. అటువంటి గురువులను సత్కరించుకునే రోజైనటువంటి సెప్టెంబర్ 5వ తేదీన మొదట ఉత్తమ గురువు, విద్యావేత్త అయినటువంటి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వరుణ్ హై స్కూల్ కరస్పాండెంట్ ఇవి రమణారెడ్డి మాట్లాడుతూ భూమి మీద పుట్టిన ప్రతి జీవికి తల్లియే తొలి గురువు అలాగే గురువులను పూజిస్తే మన తల్లిదండ్రులను పూజించినట్లు అని వారు చెప్పారు. గురువు నిరంతరం కొవ్వొత్తి లాగా తాను కరిగి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తాడని, మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని శాస్త్రాలలో చెప్పినట్లు తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుకు ఇవ్వాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైంది

గాలివీడు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైందని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిదని ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణానికి గురువులే వారధులు అలాంటి గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని గుర్తుకుచేశారు.అనంతరం ఉపాధ్యాయుల ఆటవిడుపు కోసం క్రీడా పోటీలు నిర్వహించారు.గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరయ్య,రవీంద్ర బాబు, బయ్యారెడ్డి, శివారెడ్డి,శివలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న పేద మహిళలకు ఆసుపత్రి

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం పంచాయతీలో ఉన్న గ్రామానికి చెందిన ఓబిలి రవిశంకర్ భార్య నాగమ్మ అనారోగ్యంతో పడుతుండడంతో విషయం తెలుసుకొని మంగళవారం ముక్కా సాయి వికాస్‌రెడ్డి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ఆసుపత్రి ఖర్చులకు ఎంతైనా ఆర్థిక సహాయం అందించిన మీ కుటుంబాన్ని ఆదుంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా అన్ని విధాలా పేదలకు బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించి వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కారం మార్గాలు చూస్తామన్నారు. పాత్రికేయుడు రాజా ఇంటిలో రాజాను పరామర్శించి ఆయన అనారోగ్య స్థితి బత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పలు పంచాయతీలో దేవాలయాలకు విద్యార్థులకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ప్రజల మండలాలను పొందాలని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ ఆర్వో శ్రీదర్, మధుసూదన్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాదులపై వైద్యసిబ్బంది నిర్లక్ష్యం తగదు

– డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో లక్ష్మీ

తంబళ్లపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రబలే అంటువ్యాదులపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహించరాదని డిప్యూటీ డీఎంహెచ్‌వో లక్ష్మీ హెచ్చరించారు. మంగళవారం ఆమె కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ మునికుమార్, డా.అనుపమలతో కలిసి ఎద్దులవారిపల్లెలో నిర్వహిస్తున్న మై ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటకొండ కురవపల్లెలో ఈ మధ్య కాలంలో డయేరియాతో ఇరువురు మృతి చెందిన సంఘటనపై గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వైద్యసిబ్బంది నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాల వివరాలు, తాగునీటి సౌకర్యం, క్లోరినేషన్‌పై తీసుకున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వైద్య సిబ్బంది వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని మలేరియా, డెంగ్యూ, డయేరియా, టైఫాయిడ్, విష జ్వరాల నివారణపై ప్రజలను పారిశుద్ధ్యంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణకు తోమ తెరలు వాడడం, ఫాగింగ్, తాగునీరు కాచి వడబోసి తాగేలా ప్రజలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఆమె వెంట ఎంఎల్‌హెచ్‌పీ లావణ్య, హెల్త్ అసిస్టెంట్ కృష్ణా నాయక్, డీఈఓ సోమశేఖర్, ఆశా కార్యకర్త శ్యామల, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గురువులేనిదే విద్యలేదు... విద్యలేనిదే జ్ఞానం లేదు

రాయచోటి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని బోధించే వారే గురువులని మానవత సంస్థ అధ్యక్షులు వెంకట్రామి రెడ్డి,మానవత చైర్మన్ అరామాటి శివగంగి రెడ్డి,మాజీ అధ్యక్షులు కనపర్తి శివశంకర్ రెడ్డి లు అన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రతిభా జూనియర్ కళాశాల నందు మానవత సంస్థ అధ్యర్యంలో గురుపూజోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయులు వెంకట రమణ,సుబ్బారెడ్డి,రామచంద్ర రెడ్డి,నాగయ్య,లతో పాటు ప్రవైట్ లెక్చరర్ నాగిరెడ్డి నీ దుస్సాలవతో సన్మానించి పూలమాలలతో సత్కరించి మిఠాయిలను తినిపించి పండ్ల తో పాటు మేమెంటో లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారన్నారు. రాధాకృష్ణన్ గారు ఒక సామాన్య ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించారన్నారు.తమ పిల్లలు ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకునే తల్లి దండ్రుల తో పాటు గురువులు ఆశిస్తారన్నారు. .విద్యార్థులు కూడా పట్టుదల,క్రమశిక్షణతో పెద్దలను గౌరవిస్తూ గురువులను పూజిస్తూ చదువుకున్నప్పుడే ఉన్నతమైన లక్ష్యాలను అధిరోహించగలరన్నారు. మనందరం కూడా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. ఏడాదికి ఒకసారి గురువులను సన్మానించుకోవడం మన అదృష్టంగా భావించాలన్నారు. విద్యార్థి ఉన్నతమైన స్థాయికి చేరినప్పుడే ఒక తల్లిదండ్రులు కాకుండా సంతోషపడే వారిలో గురువు కూడా ఒకరు ఉంటారని ఈ సందర్భంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్ బాషా,జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందం రెడ్డి,గంగాధర్ నాయుడు,మహబూబ్ బాషా,ఆంజనేయులు పాల్గొన్నారు.

జనసంక్షేమమే జగన్న సంకల్పం

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

జన సంక్షేమమే జగన్ సంకల్పమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలోని కస్తూరి రాజుగారిపల్లె చాగలగుట్టపల్లె, దేవలంపల్లె, గుర్రయ్యగారిపల్లె , కస్తూరి రాజు గారి పల్లె, హరిజన వాడలు, గ్రామలలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి నిర్వహించారు శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజలును ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి చొరవ చూపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటా ఘనసంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదించింది. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ లు సిద్ధక రామచంద్రారెడ్డి, యర్రంరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,ఎంపీటీసీలు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి,రెడ్డయ్య, రమణయ్య,మాజీ ఎంపీటీసీలు రాజేంద్ర నాథ్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రామచంద్ర,ప్రసాద్ రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్లు మల్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఘోర,వైఎస్ఆర్సిపి నాయకులు శిద్దక రంగారెడ్డి, స రెడ్డి,రంగారెడ్డి,గురుమూర్తి,నారద,చెన్నకృష్ణ రెడ్డి, శంకర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు తాసిల్దారు ఉదయ శంకర్ రాజు ఎం డి ఓ వెంకటరమణారెడ్డి ఏవో రమేష్ బాబు ఆర్టీసీ కిషోర్ సిఐ వరప్రసాద్ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

దువ్వూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సంజీవ రెడ్డిపల్లె, పుల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలల్లో డీసీసీ బ్యాంక్ దువ్వూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో పని చేసే గురువులను మంగళవారం సన్మానించారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ మేనేజర్ రవీంద్రారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శివమోహన్‌లు ఆయా పాఠశాలలకు వెళ్లి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు వల్ల ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని అందుకు కారణం ఉపాధ్యాయులని వారిని సన్మానించాలని జిల్లా బ్యాంక్ ఆదేశించిందని ఆ మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అలాగే డీసీసీ బ్యాంక్ సేవలు కూడా ఉపాధ్యాయులకు చేరువ చేస్తున్నామన్నారు. పుల్లారెడ్డిపేట హైస్కూలు హెడ్మాస్టర్ హరినాథ్‌రెడ్డి, సంజీవరెడ్డిపల్లె హెడ్మాస్టర్ సత్యనారాయణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవోరామ్మోహన్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న ఎస్సీ కమిషన్ చైర్మన్

జమ్మలమడుగు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి తెలియజేయడం భాగంగా జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి సీఎస్ఐ క్యాంబెల్ ఆసుపత్రి ఆవరణలో విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూరి ప్రసాద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ ఈ దేశానికి దిశా దశ నిర్దేశించిన గొప్ప మేదావి ఆయన రాజ్యాంగమే ఈ దేవానికి వెన్నముక అని తెలిపారు. ఏ చట్టం చేయాలన్న రాజ్యాంగానికి లోబడే చట్టాలు చేయాలని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎస్సై క్యాంబెల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అగస్టీన్ రాజా, ప్రముఖ పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, ఆర్పీఐఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌ఛార్జి మంచాల పుష్పరాజు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వేంపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని తెదేపా మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. వేంపల్లెలోని దర్బార్‌బాష ఇంటి దగ్గర మంగళవారం బాబు భరోసా.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తెదేపా నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ కార్యక్రమాన్ని ఎలా ముందుకు నడిపించాలో వివరించారు. బాబు భరోసా.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గంలో 45రోజుల పాటు నిర్వహిస్తారని, ప్రతి నాయకుడు, కార్యకర్త తమ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమాజ మార్గనిర్దేశకులు గురువులే

వేంపల్లె, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :

సమాజ మార్గ నిర్దేశకులు గురువులేనని వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీఎస్ రమణారెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని వృత్తులున్నా అందరినీ తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా గొప్పదన్నారు. భవిష్యత్తు తరాలను తయారు చేసే వృత్తిలో ఉండటమే గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అత్యుత్తమ బోధనతో పిల్లలను దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ బృందానికి ఆయన దిశా నిర్దేశం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థినులు ఆయనకు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు.

– ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ః

వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నాట్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సర్వేపల్లె రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఆయన ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారన్నారు. సమాజ శ్రేయస్సు ప్రదాత ఉపాధ్యాయుడేనని, నవ భారత నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదన్నారు.ఉపాధ్యాయులు కరస్పాండెంట్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌కు కౌన్సిలరు కిషోర్ ఏసీ వితరణ

పులివెందుల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని శ్రీరామహాల్ రోడ్డులో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌కు నాల్గో వార్డుకౌన్సిలరు కిషోర్ మంగళవారం ఏసీ వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు హాజరై కిషోర్ వితరణ ఇచ్చిన ఏసీని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మాలిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు వివేక్, క్రిష్ణకుమార్(కిట్టు), ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి ఓంప్రకాష్, మురళి, హరీష్, సీనియర్ పాత్రికేయులు గంగిరెడ్డి, కమిటి సభ్యులు సురేంద్ర, మురళి, జాకీర్, చిక్కనిహరిలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలను ఎప్పుటికప్పుడు పత్రికల ద్వారా తెలియజేస్తున్నారని, అలాంటి మీరందరు కలిసి కట్టుగా ఉండేందుకు ఏర్పాటు చేసుకున్న వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌కు ఏసీ వితరణ అందివ్వడం సంతోషకరమన్నారు. అలాగే ఏదైనా ప్రెస్‌క్లబ్ కావాలంటే మా సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టరు అంబకపల్లె నారాయణస్వామి, శ్రీరంగనాథస్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ యేర్వ వెంకట సుబ్బయ్య, చంద్రమౌలి, నాగరాజు, చలపతి, సిద్దయ్య, చలపతి, క్రిష్ణమూర్తి, కోడిగుడ్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మార్గదర్శకులు గురువులు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త

సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులు అని అన్నమాచార్య విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణకు ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎగువ బసినాయుడుగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రాజంపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనిగలపాటి చంద్ర, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పోతుగుంట రమేష్‌నాయుడు, టి.లక్ష్మీనారాయణ, ఎస్.నాసరుద్దీన్, ఎస్.అబ్దుల్లా, ఎస్.రామచంద్రరాజు, ఎ.వెంకటసుబ్బయ్యనాయుడు, నరసింహరాజు, నాగేశ్వర్‌నాయుడులు 14 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ సాయిలోకేష్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కాశిగారి ప్రసాద్, లెక్చరర్ పి.రామ్మోహన్‌లను ఘనంగా సన్మానించారు.

విస్డమ్ స్కూల్లో టీచర్స్‌డే

నందలూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త

నందలూరు మండలం అరవపల్లెలో ఉన్న విస్డమ్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశంలో స్కూల్ కరస్పాండెంట్ వలివి రాధా మాట్లాడుతూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చేందుకు అధ్యాపకులు బాధ్యతగా పనిచేయాలని తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని వారి అభివృద్ధికి సర్వతో ముఖంగా పాటు పడాలని ఉపాధ్యాయ లోకాన్ని కోరారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ స్థాపకులని, బోధన సక్రమంగా జరిగిననాడే విద్యార్థుల అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. శ్రీయుతులు సర్వేపల్లె రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం గురించి వివరిస్తూ సాధనతో సాధించలేనిది ఏమి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీచర్‌లు రవీంద్రరాజు, సుధాకర్, త్రివేణి, వసంత, మస్తాని, పుష్ప, లక్ష్మి, గాయత్రి, తనాజ్, పాల్గొన్నారు.

షీ సంస్థ ద్వారా మట్టికా నమన్ కార్యక్రమం

పీలేరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్తః

పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో కల శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో మట్టికా నమన్ కార్యక్రమాన్ని మంగళవారం షీ సంస్థ ద్వారా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్తానం నుంచిమట్టిని సేకరించడం జరిగిందని డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ సుధాకర్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెహ్రూ యువకేంద్రం సంఘటన రాష్ట్ర సంచాలకురాలు శ్రీమతి ఏఆర్ విజయరావ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మన రాజధాని అయిన ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంటు ఆవరణలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేసి స్థూపం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆజాద్‌కి అమత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈముగింపు ఉత్సవాలు జరుపుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం అందజేసిన మట్టిని ఒక కలశంలో పొందుపరిచారు. అంతేకాకుండా విద్యార్తులందరి చేత పాంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు పాల